నేటి దినపత్రిక

# సూర్య

18వ వసంతంలోకి


www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,22 అక్టోబర్ 2024 — 8 పేజీలు


## ఎం.నాగులపల్లిలో పులి సంచారం

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం.నాగులపల్లిలో సంచరిస్తున్నది చిరుతపులిగా అధికారులు గుర్తించారు. 2రోజులుగా పాదముద్రలను గుర్తించి పులిని కనుగొనేందుకు కెమెరాలను ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం అధికారులు ఏర్పాటు చేసిన కెమెరాకు పులి చిక్కింది. దీంతో పరిసర గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రిపూట బయటకు రావద్దని భీమడోలు పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు.



### శాంతి భద్రతల పరిరక్షణలో

## పోలీసుల త్యాగాలు అజరామం

**- ఐజి, ఎస్పీ, జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి**







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం నేపథ్యంలో ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ కవాతుల నిర్వహించి స్మృతి పేరెడును పోలీసు అధికారులు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జీవీజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ రోజు రోజుకు పోలీస్ శాఖ విధులు సవాలుగా మారుతుందని కేసులు దర్యాప్తులను ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని అలాంటి వాటిని ఎదుర్కొంటూ అవిశ్రాంతంగా పోరాడుతూ శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు ఎనలేని సేవలు చేస్తూ ప్రాణ త్యాగాలు. చేస్తున్నారని అన్నారు. జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ దేశభద్రత ప్రజారక్షణకై పోలీసులు సేవలు త్యాగాలు చిరస్మరణీయమని, నిత్య స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశ రక్షణలో సైన్యం పాత్ర ఎంతో కీలకమైందని నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే పోలీసులు తమ విధులను సమర్ధవంతంగా శక్తివంచన లేకుండా నిర్వహించడం వల్లే జీవించగలుగుతున్నామని స్పష్టం చేశారు. అమరులైన పోలీసు వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు వారిసేవలు ఎనలేనివని కొనియాడారు. ఉమ్మడిపశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్త కుమార్ మాట్లాడుతూ పోలీసులు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ తమ విధులను నిర్వర్తిస్తున్నారని అన్నారు వారి సేవలో వెళ్ళలేనివని కొనియాడారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ పోలీసుశాఖలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబ సభ్యులను కంటికి రెప్పలా కాపాడుతామని వారి యోగ క్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని తమ వంతు సహాయ సహకారాలుఅందిస్తామన్నారు. ఆగిరిపల్లి కానిస్టేబుల్ గంధం నరేంద్రను అల్లరి ముకలు దాడిలో మరణించిన మనందరి మనసులు కలిచివేసిందని, ఆవేదన కలిగించిందన్నారు. దేశం మొత్తం మీద అమరవీరులైన 216 మంది

- తరువాయి 2లో..

# పోలీసు అమరవీరులు చిరస్మరణీయులు

**- మండలి చైర్మన్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఎస్పి నివాళులు**





**భీమవరం,మేజర్‌న్యూస్:** పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా సోమవారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణిపాల్గొన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి,శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు,ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు పోలీస్ అమరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలను వుంచి, వారిని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దేశ భద్రత కొరకు ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతీ



సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన మనము పోలీస్ అమర వీరుల సంస్మరణ దినముగా జరుపుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు చెందిన స్వర్గీయ కె.ఎస్.వ్యాస్, పరదేశినాయుడు, ఉమేష్‌చంద్ర, మొదలైన అనేక మంది పోలీస్ అధికారులు, జవానులు సంఘవిద్రోహ శక్తులైన మావోయిస్టులు, తీవ్రవాదులు,ఉగ్రవాదులు, మతతత్వ తీవ్రవాదులు, శత్రుదేశాల ఉగ్రదాడులలో

- తరువాయి 2లో..

### చిన్న వెంకన్నను దర్శించుకున్న

## మంత్రి నాదెండ్ల మనోహర్





**ఏలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ సోమవారం ద్వారకా తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నివృతరావు, ఆలయ ఈఓ సత్యనారాయణ మూర్తి,

- తరువాయి 2లో..

## 24,25,26 తేదీలలో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు

**- అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** వాతావరణశాఖ ముందస్తు హెచ్చరిక బులిటన్ మేరకు ఈనెల 24,25,26 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీవర్షాలు కురుస్తాయన్న నేపధ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో భారీ వర్షాలు, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ నేపథ్యంలో కలెక్టరేట్ లో 24/7 పనిచేసే కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తుఫాను కారణంగా ఒరిస్సాలో అధికవర్షాలు నమోదవుతాయన్న హెచ్చరికల దృష్ట్యా గోదావరి వరద కూడా వచ్చే అవకాశం ఉంటుందన్న నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, తహాశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో చెరువులు కూడా నిండుగావు



న్నాయని,ఈ దృష్ట్యా చెరువుగట్లకు ఎటువంటి ప్రమాదం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

# సంస్థాగతంగా బిజెపి బలోపేతం : మాజీ మంత్రి కామినేని



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** క్షేత్ర స్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దిశగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని మాజీ మంత్రి, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం నూజివీడు లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు.బిజెపి జిల్లా అధ్యక్షులు సి.హెచ్. విక్రమ్ కిషోర్ సమావేశానికి అధ్యక్షుత వహించగా పట్టణ అధ్యక్షుడు బోను అప్పారావు అతిధులకు ఆహ్వానం పలికారు. ఈ సమావేశంలో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ నేత్రుత్వంలోని ఎన్. డి. ఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలనుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. నూజివీడు నియోజకవర్గం సభ్యత్వ నమోదులో 4వ స్థానంలో ఉందని జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ తెలిపారు. సభ్యత్వ నమోదుకు ఈ నెలాఖరు వరకు సమయం ఉందని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని ప్రతీ మండలంలో 3 వేలకు తగ్గకుండా పార్టీ బాద్యులచే సభ్యత్వాలు జరగాలని సూచించారు. జిల్లా బిజెపి కన్వీనర్ కట్నేని కృష్ణ ప్రసాద్,జిల్లా సభ్యత్వ ప్రముఖ్ శరణాల మాలతీ రాణి,జిల్లా ప్రధాన కార్యదర్శి, నూజివీడు నియోజకవర్గ ఇంచార్జ్ కోటప్రోలు కృష్ణ, నియోజకవర్గ కన్వీనర్ జి. ఆర్. కె. రంగారావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లిపూడి రాజశేఖర్, మాటూరి ప్రసాద్, జిల్లా కార్యదర్శి మాగంటి వాసు మాస్టర్,రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు శివరాజు వసుంధరదేవి, నూజివీడు, అగిరిపల్లి మండల పార్టీ అధ్యక్షులు గోగినేని శ్రీనివాస కుమార అప్పారావు, కొవ్వలి బాబురావు జిల్లా కార్యవర్గ సభ్యులు భావరాజు పుల్లారావు, దోసపాటి జనార్ధనరావు,కుటుంబరావు చౌదరి,బడుగు శ్రీకాంత్,యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు దద్దనాల రవికిషోర్, మైనార్టీ మోర్చా నాయకులు షేక్ అలీషా,,పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి మురళీమోహనరావు,బట్టా సత్యనారాయణ, శ్రీకర్,ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు సంజయ్,పార్టీ నాయకులు సాయన సత్యనారాయణ, అచ్యుత రామయ్య, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాతృభూమి కోసం పనిచేసిన వీర జవాన్లు



**కలిదిండి,మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా రూరల్ సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో కలిదిండి మండవల్లి, కైకలూరు రూరల్,ఎస్ఐలు కలిసి కలిదిండి సెంటర్లో మానవహారం నిర్వహించి అక్కడనుండి బైక్ మీద హెలిమేట్ తో ర్యాలీగా కలిదిండి మండలం మూలలంక గ్రామం లో బలిమెల వద్ద మావోయిస్టుల కాల్పులలో ప్రాణాలు విడిచిన కర్రే మనోజ్ కుమార్ విగ్రహం వద్దకు, సిబ్బంది సిబ్బందితో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ దేశ భద్రత కొరకు ప్రాణాలు అర్పించిన పోలీస్ త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన పోలీస్ అమరవీరుల సంస్మరణ జరుపుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో కలిదిండి ఎస్ఐ వెంకటేశ్వరావు, మండవల్లి ఎస్ఐ రామచంద్ర రావు, రూరల్ ఎస్సై వి.రాంబాబు, పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ ఎం.విజయ్ బాబు,కర్రీ మనోజ్ కుమార్, తండ్రి కర్రీ సత్యన్నారాయణ, తల్లి కర్రీ అప్పయమ్మ, బంధుమిత్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఎడ్, అడ్మిషన్ కొరకు నోటిఫికేషన్ జారీ


**ఏలూరు,మేజర్‌న్యూస్ :** బి.ఎడ్.ప్రత్యేక విద్య కోర్సు 2024-26 విద్యా సంవత్సరమునకు అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ జారీ 'రిహేబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా" (ఆర్ సి ఐ) న్యూఢిల్లీ వారు రెండు సంవత్సరముల "బి ఎడ్ స్పెషల్ ఎడ్యుకేషన్ కొరకు నోటిఫికేషన్ విడుదల చేశారు. " ప్రత్యేక విద్య కోర్సు 2024-26 విద్యా సంవత్సరమునకు గాను అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ జారీ చేసారని పరివర్తన్ బధిరుల పాఠశాల ప్రిన్సిపల్ డి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. డిగ్రీ నందు ఓ సి, వారికి 50 శాతం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, పిహెచ్., వారికి 40 శాతం మార్కుల ఉత్తీర్ణత పొందిన యువతీ యువకులు అర్హులనీ, ఈ కోర్సు పూర్తయిన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్వహించు డి ఎస్ సి సర్వ శిక్షా అభియాన్ ( రాజీవ్ విధ్యామిషన్)నందు ఐ.ఇ.ఆర్.టి రీసోర్సు టీచర్లుగా, కేంద్రీయ విద్యాలయాలు , నవోదయ సి.బి.ఎస్ ఈ స్కూల్స్ , ప్రభుత్వ,స్వచ్ఛంద సంస్థలలో ఉపాధి పొందవచ్చునని అన్నారు. కావున ఆస క్తి గల అభ్యర్థులు ఈ నెల 31లోపు ధరఖాస్తు చేసుకోవలసిందిగాకోరారు. ఈ ప్రత్యేక విద్యకుసంబందించి ఏలూరు దొండపాడులో ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటి వారు కాలేజీ నిర్వహిస్తున్నారు అని తెలియజేశారు.ఇతర వివరములకు సెల్-99486 00642, వారిని సంప్రదించవచ్చునని ఈ సందర్భముగా పేర్కొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న భవనాలు పరిశీలన



**నరసాపురం,మేజర్ న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్‌స సెంటర్ ట్యాక్సీ స్టాండ్ ఎదురుగా శిథిలావస్థలో ఉన్నా భవనాన్ని సోమవారం మున్సిపల్ కమీషనర్ యం అంజయ్య గ పరిశీలించారు. ఆ భవనములో వ్యాపారం చేస్తున్న వారి వద్దకు వెళ్లి వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ఈ భవనము శిథిలావస్థలో ఉన్నందున వెంటనే వ్యాపారులు ఈ భవనం ఖాళీ చేయాలని హెచ్చరించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి పూర్తిస్థాయిలో నివేదిక తయారుచేసి సమర్పించాలని అధికారులకు సూచించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను నిర్వీర్యం చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టి పి యస్ త్రినాథరావు,సచివాలయ సిబంది తదితరులు పాల్గొన్నారు.

# 100 ఎకరాల రైతులకు న్యాయం చేయండి



**కైకలూరు,మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలోని వైయస్సార్ నగర్ సమీపంలో గల 100 ఎకరాల చేపల చెరువు రైతులకు న్యాయం చేయాలని సోమవారం స్థానిక ట్రావెలర్స్ బంగ్లా నందు పంజా ఏసు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో రూ 85 వేలు లీజు పలికే 100 ఎకరాల చెరువును మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ రూ60 వేలకే 10 సంవత్సరాలు బలవంతంగా అగ్రిమెంట్ రాయించుకుని లీజు కూడా సక్రమంగా చెల్లించడం లేదని గత రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా ఆయన అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీ లోపు 2022 వ సంవత్సరం నుండి రూ 85 వేలు లీజు చెల్లించాలని లేని పక్షాన చెరువులో ఉన్న చేపలను పట్టుబడి పట్టి సొమ్ము చేసుకుని నష్టాన్ని భర్తీ చేసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఒక రైతుకి సంబంధించి 1.95 సెంట్లుకు గాను 1 ఎకరానికి మాత్రమే లీజు చెల్లిస్తున్నారని,మిగిలిన 95 సెంట్లకు గాను ఆన్లైన్లో భూమి చూపించకపోవడం వలన లీజు ఎగనామం పెట్టారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మైగాపుల వెంకటరత్నం, రామాంజనేయులు, గుగ్గులపు శ్రీనివాసరావు, షేక్ హాజీ తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల త్యాగాలు అజరామం

మొదటిపేజి తరువాయి

మరల పేర్లను జిల్లా అదనపుఎస్పిఅడ్మిన్ ఎన్.సూర్యచంద్ర రావు చదివి వినిపించారు. అమరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి విచారించి శ్రద్ధాంజలి ఘటించారు. అధికారులందరూ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి అమరులకు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి దాత్రిరెడ్డి ఏఆర్ అదనఎస్పిఎన్ఎస్ఎస్ శేఖర్,పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరులు చిరస్మరణీయులు

మొదటిపేజి తరువాయి

ప్రాణాలు అర్పించారన్నారు. రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూదేశంకోసం,రాష్ట్రంకోసం ప్రాణాల ర్పించిన పోలీసులు చిరస్మరణీయులు అన్నారు. సౌకర్యాలు లేమితో సేవచేస్తున్నారని ఎంతగానో గుర్తించిన స్వర్గీయ వెంగళరావు వీరికి జీతభత్యాలను పెంపుదల చేయడం జరిగిందన్నారు. సమాజంలో వ్యవస్థ పట్ల అవగాహనతో పని చేస్తే మనిషి ఉన్న లేకున్నా గుర్తిండిపోతారన్నారు. ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజల్లో అభిమానం గౌరవం పొందేలా ప్రతీ పోలీసు విధులు నిర్వహించాలన్నారు. జిల్లా పోలీసు శాఖ బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. తొలుత జిల్లా పోలీసు శాఖ రూపొందించిన అమర వీరుల గ్రంథంలో దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన అమర వీరుల పేర్లను (రోల్ ఆఫ్ హానర్) జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి అందజేశారు. అదనపు ఎస్పీ వి.భీమారావు దేశ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన రోల్ ఆఫ్ హానర్ లోని పేర్లును చదివి వినిపించారు.మన జిల్లాలోని విధినిర్వహణలో అమరులైన 4 గురు పోలీసులు ఎ.నాగేశ్వరరావు, డి.పీటర్,డి.హెచ్.వి.జిశ్రీనివాస్, ఎస్.వి.ఎస్. ఎన్ ఆచార్యులు నలుగురు పోలీసు ఉద్యోగులు ప్రత్యర్థి దాడులులో అమరులై ప్రాణాలు అర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాదెళ్ల బాలాజీ మారుతి మురళీకృష్ణ,ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ఎస్ కుమారేశ్వరన్, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.సత్యనారాయణ, భీమవరం డిఎస్పీ రావూరి గణేష్ జయసూర్య, తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ రావి రాంబాబు, పోలీసుఅధికారులు,పోలీసులు, విధినిర్వహణలో ప్రాణాలుకోల్పోయిన పోలీసుకుటుంబ సభ్యులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్

మొదటిపేజి తరువాయి

ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికారు.అనంతరంమంత్రిశ్రీవారినిదర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు.ఆలయ ప్రధానార్చకులు జగన్నాధ చార్యులు (రాంబాబు)స్వామివారి ఆలయంలో మంత్రికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదాశీర్వచన మండపంలో వేదపండితులు మంత్రికివేదాశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు మంత్రిని దుశ్శాలువాతో సత్కరించి,శ్రీవారిచిత్రపటాన్ని, స్వామివారిప్రసాదాలను అందజేశారు.మంత్రితోపాటు ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్లధర్మరాజు,బడేటి రాధాకృష్ణయ్య (చంటి), బొలిశెట్టిశ్రీనివాసరావు,జంగారెడ్డిగూడెంఆర్డీఓ కె.అద్దయ్య, ప్రముఖులు నారా శేషు, రెడ్డి అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, ఆలయ ఏ ఈఓ నటరాజరావు, డిప్యూటీ ఈఓ బాబురావు,ఆలయ అధికారులు మద్దాల శ్రీనివాస్, ఆలయ ప్రోటోకాల్ అధికారిఅప్పన్న,రెవిన్యూ సిబ్బంది,ప్రభృతులు పాల్గొన్నారు.మంత్రిరాత్రికి ద్వారకాతిరుమల లో బస చేస్తారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ద్వారకా తిరుమల నుండి బయలుదేరిఏలూరు చేరుకొని అధికారులతో సమీక్షిస్తారు.

## క్షీరారామంలో పంచ హారతులు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం భక్తులు విరివిగా పాల్గొని అభిషేకాలు,అర్చనలు చేశారు, సాయంత్రం స్వామివారికి పంచ హారతుల కార్యక్రమానికి చేశారు,

భక్తులు అనేకమందిపాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు , మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు భక్తులకు చేశారు, కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగింది.

# రైతాంగ సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను కలిసిన సిపిఐ బృందం



ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు జిల్లా కలెక్టర్‌కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,సిపిఐ నాయకులు రైతాంగ సమస్యలపై ప్రజా సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. ముసునూరు మండలంలో గుల్లపూడి, లోపూడి, చెక్కపల్లి లింగపాలెం మండలంలో కలరాయన గూడెం గ్రామాలకు చెందిన రైతులకు మొక్కజొన్న విత్తనాల కంపెనీల వారు నకిలీ విత్తనాలు ఇచ్చి రైతులకు దిగుబడి రాక తీవ్ర నష్టాలకు గురయ్యారని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్కు రైతులు మోసం చేసిన మొక్కజొన్న సీడ్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. జంగారెడ్డిగూడెం మండలంలోని రైతు భూమికి సంబంధించి హక్కు పత్రాలు ఇప్పించాలని,చింతలపూడి మండలం మల్లాయగూడెం గ్రామ ప్రజలకు గత 10 ఏళ్లుగా త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని వివరించారు. జిల్లా కలెక్టర్ ను,జిల్లా ఎస్పీని కలిసిన వారిలో రైతు సంఘం నాయకులు వరప్రసాదరావు ఆనంద్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జెవి రమణ రాజు,బికెఎంయు జిల్లా ఉపాధ్యక్షులు గోలిమే బాల యేసు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# ఆజాద్ హింద్ ఫౌజ్ దినోత్సవం



పాలకొల్లు ,మేజర్‌న్యూస్: స్థానిక జివిఎస్‌విఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు సుభాష్ చంద్రబోస్ అక్టోబర్ 21 1943వ సంవత్సరంలో స్థాపించబడిన గవర్నమెంట్ ఆఫ్ ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపన దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి పిల్లలు ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశపు తొలి కమాండర్ ఇన్ చీఫ్ నేతాజీ అని,వర్ధంతి లేని జయంతి జరుపుకునే ఒకే ఒక్క స్వాతంత్ర సమరయోధుడిని. నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని చెప్పిన స్వాతంత్ర సమరయోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బి.త్రిమూర్తులు పాల్గొన్నారు,

# ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు డీఎస్సీకి ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు పెంపు

**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రతిభావంతులైన పేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ శిక్షణను ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభరాణి తెలిపారు. ఈనెల అక్టోబర్ 21 తేదీనుండి ఈ నెల 25 వ తేది వరకు దరఖాస్తు గడువు పొడిగించటం జరిగింది అన్నారు. ఆసక్తి గల విద్యార్థులు jnanabhumi. ap.gov.in "వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని,కోచింగ్ ఎంపిక కోసం ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్టు నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారు కె.శోభరాణి తెలిపారు.

## పల్లె పండుగతో ప్రతి పల్లెలో సందడి : ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: పల్లె పండుగ పేరుతో నిర్వహిస్తున్న గ్రామసభల ద్వారా ప్రతి పల్లెలో పండుగ వాతావరణన్ని చూస్తున్నానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. సుమారు 50 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలు నిర్వహించిన ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి కార్యక్రమంలో మాట్లాడే కంటే కూటమి ప్రభుత్వం పల్లెలకు చేస్తున్న అభివృద్ధిని ప్రజల ముందు ఉంచేందుకే పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ప్రజా భాగస్వామ్యంతో పల్లెల అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అందరూ సహకరించాలని ఆయన కోరారు. పాలన చేయకపోగా పల్లె వాతావరణన్ని కలుషితం చేసిన ఘనత వైసిపి నేతలకు దక్కుతుందన్నారు. 100 రోజుల పాలనలోనే గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెల అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలు విడుదల చేస్తున్న నిధులు దీనికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పుల్లా బాబి, దాసరి అప్పన్న, కిరపర్తి వెంకట్రావు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా నేనున్నా

– వైసిపి రాష్ట్ర రైతు విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణంలో వైసీపీ రాష్ట్ర రైతు విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురామ్ నాయుడు ని పడమర విప్పర్రు, పెద్ద తాడేపల్లి, జగ్గన్నపేట, జట్లపాలెం, కస్పా పెంటపాడు గ్రామాలకు చెందిన సుమారు 200మంది వైయస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. వీరిలో తాడేపల్లిగూడెం జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, మాజీ కొప్పులవేలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, ఎంపీటీసీ మార్లపూడి సుబ్బారావు, వైసీపీ నాయకులు కందుబోయిన కృపావరం మాకరాజు సతీష్, నల్లిమిల్లి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వడ్డీ రఘురాం మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉన్నానని ఏ సమస్య వచ్చినా నా వంతు నేను సహాయ సహకారాలు అందిస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

## మంత్రి నాదెండ్లకు ఘన స్వాగతం పలికిన కూటమి నేతలు



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చిన్న వెంకన్న ఆలయానికి విచ్చేయు సందర్భంగా పోలసానిపల్లి హైవే వద్ద జనసేన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ,బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో చిన్న వెంకన్న ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ పండితులు అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలుకగా బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవారిను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందజేశారు.ఆలయ అధికారులు స్వామివారి జ్ఞాపకను అందజేశారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, మండల అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల అధికారులు, స్థానిక పోలీస్ సిబ్బంది,మండలం నాయకులు పోలిన శ్రీను,జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు జోహార్లు

– నివాళులర్పించిన ఎస్ఐ నవీన్ కుమార్, విద్యార్థులు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు జీలుగుమిల్లి ఎస్ఐ. పి. నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు ఘన నివాళులర్పించారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించి పోలీస్ అమర వీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పి నవీన్ కుమార్ మాట్లాడుతూ స్వేచ్ఛ యువత భారతదేశం కోసం ఎందరో పోలీస్ వీరులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. వారి త్యాగాన్ని అందరూ స్మరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కొనియాడారు. అమరవీరులకు కొద్దిసేపు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన వైద్యశాఖ జెసి రమేష్




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో శనివారం జనరల్ వార్డులో బెడ్ పై ప్రసవించిన ఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ జాయింట్ కమిషనర్ రమేష్ కిషోర్ సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీలు నిర్వహించారు. ఏరియా ఆసుపత్రిలో ఉన్న ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించి రోగులతో స్వయంగా మాట్లాడి అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది పనితీరు పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం జరిగిన ఘటనపై బాధితురాలు వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నామని, ఆస్పత్రి ఆవరణలో అధికంగా కుక్కలు పందులు సంచరించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డెలివరీలో జరిగిన అలసత్వాన్నికి కారుకులపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కమిషనర్ రమేష్ కిషోర్ తెలిపారు. ఆసుపత్రిలో ఓపిపరంగా సేవలు బాగున్నాయని, ముగ్గురు గైనకాలజిస్ట్ సేవలు అందుబాటులో ఉన్న,కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని తెలిపారు. ఆసుపత్రిలో సామాగ్రి, మందులు కొరత, సిబ్బంది కొరతపై ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ సిబ్బంది కొరత పై మంత్రి దృష్టికి తీసుకు వెళ్లామని ఆయన తెలిపారు.

# బాలల హోమ్‌లు సందర్శించిన న్యాయ సేవాధికారి రత్న ప్రసాద్



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పోణంగి రోడ్డులోని రవితేజ చిల్డ్రన్ హోమ్ వట్లూరులోని గునెల్లా చిల్డ్రన్ హోమ్, హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి విభిన్న ప్రతిభావంతుల గృహం, లైఫ్ గివెర్స్ చిల్డ్రన్ హోమ్, కొక్కిరిపాడు లోని షేర్, భోగాపురం లోని విన్ అవర్ నేటివ్ చిల్డ్రన్ హోమ్‌ం,కొప్పాకలోని సెయింట్ జాన్సన్ కేర్ హోం ను సందర్శించారు ఈ సంక్షేమ గృహాల్లోని బాల,బాలికలకు అందిస్తున్న వసతులు పైన,ఆహార పదార్థాల నాణ్యత, మంచినీటి సౌకర్యాల పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాల బాలికల కు అందించే వసతులపై, ఆహార నాణ్యత విషయాలలో రాజీ పడవద్దని, బాల బాలికలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే చదువు పైన దృష్టిని సారించగలరని సూచించారు,బాల బాలికలకు ఎటువంటి న్యాయ సహాయం అవసరమైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని లేదా 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసిన తగిన న్యాయ సహాయం అందుతుందని తెలియజేశారు.

# విద్యాశాఖలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**– జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా విద్యా శాఖ అధికారుల వారితో సమీక్షా సమావేశం నిర్వహించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మీరు రూపొందించిన విజయకేతనం స్టడీ మెటీరియల్ రాష్ట్రం అంత ఆదర్శం అయ్యిందన్నారు. గత సంవత్సరం మీ అందరి సహకారంతో మనం విద్యార్థులకి అందజేసిన విజయకేతానం చాలా మంచి ఫలితాలని ఇచ్చిందని, గత సంవత్సరం తయారు చేసిన విజయకేతనం పుస్తకం 100 రోజుల ఏక్షన్ ప్లాన్ చేసామని, దానిని ఈ సంవత్సరం 120 రోజులకి పెంచి 120 రోజుల లోపు మనం పిల్లలతో పరీక్ష ప్రిపరేషన్ పూర్తి చేయించి, రివిజన్ చేయించే మనం చూడాలని ఆదేశించారు. తరగతిలో వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఒక ఉపాధ్యాయుడు వారిని దత్తత తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించవలసినదిగా .ఆఖరిగా 10 వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాల కొరకు ప్రత్యేక తరగతులు



నిర్వహించి గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు తీసుకురావటానికి ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమిష్టి గా ప్రణాళికలను రచించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# ఏలూరు పార్లమెంట్ పరిధిలో జిఎంఆర్ సంస్థలు



**– ఏర్పాటు చేయాలని బిజినెస్ చైర్మన్ బీవీఎన్ రావుకు విజ్ఞప్తి చేసిన ఎంపీ**

**దిల్లీ/ ఏలూరు,సూర్యబ్యూరో :** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జిఎంఆర్ సంస్థలు ఏర్పాటు చేయాలని జిఎంఆర్ సంస్థల బిజినెస్ చైర్మన్ బీవీఎన్ రావుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీలోని ఆయన కార్యాలయంలో సోమవారం ఎంపీ కలిసి వినతిపత్రం అందజేశారు.

ఏలూరు ప్రాంతంలో జిఎంఆర్ గ్రూప్‌కు సంబంధించి సంస్థలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న జిఎంఆర్ సంస్థల బిజినెస్ చైర్మన్ బీవీఎన్ రావు సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు. ఈ జిఎంఆర్ సంస్థలు ఏలూరు పార్లమెంట్ ప్రజల అభివృద్ధికి ఎంతగానో తోడ్పాడుతుందని అని అన్నారు.

# సిఎస్ఆర్ నిధులు విడుదల చేసి ఏపీని ఆదుకోండి

**– పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్‌కు ఎంపీ వినతి**

**దిల్లీ / ఏలూరు,సూర్య బ్యూరో :** రాష్ట్ర విభజన అనంతర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఏపీకి ప్రత్యేకంగా సిఎస్ఆర్ నిధులు విడుదల చేసి ఆదుకోవాలని పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ కు ఏలూరు ఎంపీ, ఇంధనం, సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీలోని ఆయన కార్యాలయంలో సోమవారం పెట్రోలియం కార్యదర్శిని కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినతిపత్రం అందజేసి, పరిస్థితిని వివరించారు. అలాగే ఏపీలో ఇంధనం, సహజవాయువు శాఖ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా నిధులు విడుదల చేయడంలో ప్రాధాన్యత కల్పించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ఎంపీ వివరించిన సమస్యలను సావధానంగా విన్న పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ సానుకూలంగా స్పందించారు.

నిధులు విడుదల చేయడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు.



## ఎస్‌బి సిఐ ఆది ప్రసాద్‌కు ప్రశంస పత్రం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పోలీసు ప్రధాన కార్యాలయ, పోలీస్ మైదానంలో నిర్వహించిన పోలీసుల అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ సేవలు అందించి నందుకు గాను జిల్లా కలెక్టర్ చే ప్రశంస పత్రం స్పెషల్ బ్రాంచ్ సీఐ బి.అది ప్రసాద్ అందుకున్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే నాయకర్ సమీక్ష



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మండల స్థాయి అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ, పోలీస్, మండల అభివృద్ధిశాఖ అధికారులతో ఆయన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ దీర్ఘకాలిక పెండింగ్‌లో వున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు.తన దృష్టికి తీసుకువస్తే సమస్యలను సంబంధించినపై అధికారులు, మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు .ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం తహసీల్దార్ టి. రాజరాజేశ్వరి, ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణంరాజు ,డిప్యూటీ తహసిల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్, నరసాపురం రూరల్ ఎస్సై టి.వెంకట సురేష్, మొగల్తూరు ఎంపీడీవో త్రిశూలపాని, మొగల్తూరు తాహసిల్దార్ ఏరాజా కిషోర్,డిప్యూటీ తహసిల్దార్ దువ్వూరి సుగుణ సంధ్య, మొగల్తూరు ఎస్సైజి వాసు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన

**తమకు సరఫరా చేసిన నీటిని అధికారులు తాగాలి**





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** తమకు సరఫరా చేసిన నీటిని అధికారులు తాగాలి" అనే కథనం సూర్య దినపత్రికలో ఇటీవల ప్రచురితమైంది ఈ కథనానికి స్పందించిన అధికారులు పైపులకు మరమ్మత్తులు చేసి వాటర్ ట్యాంక్ ను బ్లీచింగ్‌తో క్లీన్ చేసి చుట్టూ ఫ్లాట్ ఫామ్ లో మురుగునీరు నిలువ ఉండకుండా మట్టితో సదును చేశారు. వాటర్ ట్యాంక్ నుంచి అదనంగా వచ్చే నీటిని బయటకు వెళ్లేలా దారి మళ్ళించారు. సూర్య కథనానికి స్పందించి మరమ్మతులు చేసిన అధికారులకు, సూర్య దినపత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## 23న కేంద్ర పథకాలపై సమావేశం

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ )సమావేశం ఈనెల 23వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో నిర్వహించనున్నట్లు సీఈవో కె.సుబ్బారావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ ,అభివృద్ధి పథకాలపై పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగే సమావేశంలో సమీక్షిస్తారు. ఈ సమావేశానికి సభ్యులు, జిల్లా అధికారులు హాజరుకావాలని జడ్పీ సీఈవో సుబ్బారావు కోరారు.

# సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

## – అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం



**భీమవరం,మేజర్ న్యూస్:** అర్జీదారులు విన్నవించే సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన పరిష్కారాన్ని వేగవంతంగా అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) హాలు నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి,అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 179 అర్జీలు వచ్చాయి.

– వీటిలో కొన్ని సమస్యలు ఇలా ఉన్నాయి – వ్యవసాయ భూమి జాయింట్ ఎల్ సి నెంబర్ నుండి వేరు చేయాలని ఇరగవరం మండలం కంతేరు గ్రామం నుండి వెలగల జయరామిరెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంటి స్థలం సరిహద్దు దారి సమస్యను పరిష్కరించాలని పెనుమంట్ర మండలం మాముదూరు గ్రామం ఎం.ఎన్. నారాయణస్వామి, ఫిర్యాదులో పేర్కొన్నారు.2022 సంవత్సరం నా భర్త క్యాన్సర్ వ్యాధితో చనిపోయారు వితంతు పెన్షన్ కు మంజూరు చేసుకోగా ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదు. పెన్షన్ మంజూరు చేయాలని గణపవరం మండలం వెంకట్రాజపురం గ్రామం చెందిన సిద్దాబత్తుల మిస్సమ్మ ఫిర్యాదులో పేర్కొన్నారు. 10సంవత్సరముల నుండి అద్దె గృహములో ఉంటున్నాము ఎటువంటి సొంత గృహములు లేవు. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన భారతి దివ్యశ్రీ దుర్గ ఫిర్యాదులో పేర్కొన్నారు. తండ్రి ఎక్స్ సర్వీస్ మెన్. ప్రభుత్వం కలవపూడి గ్రామంలో ఐదు ఎకరముల భూమిని మంజూరు చేసి ఉన్నారు. ఆ భూమిని సాగు చేసుకొనుచున్నాము. ప్రభుత్వం పట్టా ఇప్పించాలని కోరుతూ కాళ్ల మండలం ఎస్సి బోస్ కాలనీ గ్రామము నుండి బందెల లాజరు ఫిర్యాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె. ఉదయ భాస్కరరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి దోసి రెడ్డి, కెఆర్ ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి,డ్వామా పిడి డా.కె.సిహెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సురక్ష ,పీఎం జీవన జ్యోతి

### బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలి



**భీమవరం,మేజర్న్యూస్:** సోమవారం కలెక్టరేట్ కార్యాలయం మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి "జిల్లాలో గ్రామ స్థాయి జన సురక్షకార్యక్రమం ప్రచార పోస్టర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను జిల్లాలో పెద్ద ఎత్తున ప్రచారం చేసేందుకు అక్టోబర్ 15 నుండి జనవరి 15 వరకు మూడు నెలలుపాటు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ ఈ పథకంలో చేరవచ్చని ఆదాయం పరిమితి లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ రెండు పథకానికి అర్హులులని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పీఎం జెజెబివై పథకంలో చేరే వారు సంవత్సరానికి రూ.436లు ప్రీమియం చెల్లించవలసి ఉంటుందన్నారు.ఇది సాధారణ మరణానికి మాత్రమే వర్తిస్తుందని చెప్పారు.

ఈ పథకంలో చేరేందుకు 18 ఏళ్ల నుండి 50ఏళ్ల మధ్య వయసు కలిగిన వారు అర్హులని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పీఎం ఎస్బివై పథకంలో రూ.20 లు నామమాత్రపు ప్రీమియం చెల్లించి కొనసాగవచ్చు అన్నారు. పిఎం ఎస్ బివై పాలసీ తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే ఈ పథకం నిబంధనల మేరకు వర్తిస్తుందన్నారు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు మధ్య గలవారు ఈ పథకంలో చేరవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె ఉదయ భాస్కరరావు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఏ నాగేంద్ర ప్రసాద్, డిఆర్డిఏ పిడిఎం ఎస్ ఎస్. వేణుగోపాల్, డ్వామా పిడి డా. ఏసిహెచ్ అప్పారావు, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై చొరవ చూపాలి

### – అధికారులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచన



**పెదపాడు,మేజర్న్యూస్:** గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న ప్రజల సమస్యలను "మీ కోసం" ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా త్వరితగతిన పరిష్కరించేలా ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు ప్రభుత్వం తరపున పరిష్కారాన్ని పొందాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..సోమవారం పెదపాడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అమీలు జమ, తాసిల్దార్ కృష్ణ జ్యోతి, టీడీపీ నాయకులు లావేటి శ్రీనివాసరావు, గుత్త అనిల్,మోరు శ్రావణి, మోరు దశరథ్,బొమ్మి ప్రభాకరరావు, కొత్తూరు చిన్నబాబు సహా పలువురు మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల రోడ్లో మద్యం షాపు వద్దు



పాలకొల్లు,మేజర్ న్యూస్: పాలకొల్లు నుండి పెంకిళ్లపాడు వెళ్లే టిట్కో నివాస గృహిణులు మద్యం షాపు వద్దని వాపోతున్నారు, ఇటీవల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడినాక కొత్తగా మద్యం పాలసీ అమలు అయింది, అయితే ఈ రోడ్డులో మద్యం షాపు పెట్టడం వల్ల అనేకమంది మద్యం సేవించి మహిళలను వేధించే అవకాశం ఉన్నందున, షాపును తొలగించాలని లేకుంటే ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నారు, సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకుని వేరొక చోట వ్యాపార కార్యకలాపాలు జరపాలని కోరుకున్నారు,

# ముదినేపల్లి ఎస్ఐగా వీర భద్రరావు



ముదినేపల్లి,మేజర్ న్యూస్ : ముదినేపల్లి ఎస్సై గా వీరభద్రరావు ముదినేపల్లి పోలీస్ స్టేషన్ లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ముదినేపల్లి ఎస్సై గా బాధ్యతలు నిర్వహించిన డి.వెంకట్ కుమార్ బదిలీపై కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. కాళ్ళ ఎస్ఐ గా పనిచేసిన వీరభద్రరావు ముదినేపల్లి బదిలీపై వచ్చారు. ఎస్సై ను స్టేషన్ సిబ్బంది సచివాలయ మహిళా పోలీసులు పలువురు నాయకులు అభినందించారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టం

### – కలెక్టరేట్లో పిడిఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ : జెసి



ఏలూరు,మేజర్ న్యూస్: ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకత మరియు నిత్యవసర వస్తువులు కార్డుదారులకు సక్రమంగా పంపిణీ జరిగే విధంగా పటిష్ట నిఘా ఏర్పాటు చేయు లక్ష్యంతో కలెక్టరేట్లో పిడిఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. జిల్లాలో గల ఎంఎల్ఎస్ పాయింట్స్ , చౌక దుకాణాలు,ఎం డి యు ఆపరేటర్ల పనితీరు పై పౌరసరఫరాల శాఖ రెవిన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతుందన్నారు. జిల్లాలో గల ఆరు ఎమ్ఎల్ఎస్ పాయింట్ల నందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజా పంపిణీవ్యవస్థ ద్వారా ప్రజలకు అందజేయు నిత్యవసర సరుకుల నిల్వ,పంపిణీను సదరు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ఏమైనా ఆటంకం జరిగినట్లు సమాచారం వచ్చిన ఎటువంటి వారిని ఉపేక్షించేది లేదని,వారిపై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇచ్చుచున్న బియ్యం పోర్ట్ ఫైడ్ బలవర్ధకమైన ఆహారం కలిగి ఉన్నదని విటమిన్ బి12, పోలిక్ యాసిడ్,ఇతర క్యాలరీస్ కలిగి ఉన్నాయన్నారు.ఈ బియ్యాన్ని ప్రతిఒక్క కార్డుదారులు సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. చాలామంది కార్డుదారులు వీటి విలువ తెలియక బహిరంగ మార్కెట్లలో తక్కువ ధరకు అమ్ముట వలన వారికే కాకుండా ప్రభుత్వానికి కూడా నష్టం వాటిల్లుతుందన్నారు. సమస్యలు ఉంటే కమాండ్ కంట్రోల్ సెంటర్ వాట్సాప్ నెంబర్ 7702003584, 08812–230448 ద్వారా వారి ఫిర్యాదులు తెలియజేయవచ్చన్నారు.

# ఆధార్ నమోదుకు కేంద్రాలు : ఎంపీడీవో రామకృష్ణంరాజు



**నర్సాపురం రూరల్, మేజర్న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పలుగ్రామాల్లో ఆధార్ నమోదు, మార్పులు చేర్పులు చేసుకునేందుకు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీ ఓజివిఎస్ రామకృష్ణ ంరాజు తెలిపారు. ఆధార్ ప్రత్యేకడ్రైవ్లో భాగముగా తాత్కాలిక కేంద్రాల ను ఈనెల 22, 23 తేదీల్లో లక్ష్మనేశ్వరం –1, ఎల్బి చర్ల,సరిపల్లి గ్రామాల్లో నమోదు జరుగుతా ది అన్నారు.24, 25 తేదీల్లో లక్ష్మనేశ్వరం–2,పసలదీవి,లిఖితపూడి గ్రామాల్లో ఆధార్ నమోదు జరుగుతుదన్నారు.

స్కూలు, కళాశాల విద్యార్థులు,0 నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఈ కేంద్రాలను ఉపయోగించుకోవాలని ఎంపీడీవో కోరారు.

# కార్తీకమాసంలో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

## – కొవ్వూరు డిపో మేనేజర్ వైవివిఎస్ కుమార్




**పోలవరం,మేజర్ న్యూస్ :** పవిత్రమైన కార్తీక మాసంలో శైవక్షేత్రములను దర్శించుటకు వీలుగా ఏపీఎస్ఆర్టీసీ కొవ్వూరు డిపో వారిచే ప్రత్యేక బస్సులు నడపబడుచున్నవని కొవ్వూరు డిపో మేనేజర్ వైవివిఎస్ కుమార్ సోమవారం తెలిపారు.కార్తీక మాసంలో నవంబర్ 2వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు నడపబడునని కొవ్వూరు డిపో మేనేజర్ తెలిపారు. పంచారామాలు– అమరావతి అమరారామం, భీమవరం సోమరామము, పాలకొల్లు క్షీరారామం, ద్రాక్షారామం భీమారామము , సామర్లకోట కుమరారామము ఈ పంచారామముల బస్సులు కార్తీక మాసంలో ప్రతి ఆదివారం 3, 10, 17, 24 తేదీలలో రాత్రి 7 గంటలకు కొవ్వూరు డిపో నుండి బస్సు లు బయలుదేరి సోమవారం రాత్రి 7 గంటలకు కొవ్వూరు డిపో కు చేరతాయన్నారు.ఉద్యోగస్తుల కోసం కార్తీక మాసం శనివారం 2,9,16, 23, 30 తేదీలలో రాత్రి 7గంటలకు బస్సు బయలుదేరి తిరిగి సోమవారం రాత్రి 7 గంటలకు డిపోకు చేరతాయన్నారు.మనిషి ఒక్కరికి టికెట్ విలువ పల్లె వెలుగుకి రూ.700, సూపర్ లగ్జరీకి రూ.1070 గా నిర్ణయించడం జరిగిందన్నారు.

– ఏకాదశరుద్రుల యాత్ర – వ్యాగ్రేశ్వరం, కే పెద్దపూడి, పుల్లేటికుర్రు, గంగలకుర్రు అగ్రహారం, గంగలకుర్రు, పాలగుమ్మి, మొసలపల్లి, ముక్కామల, నేదునూరు, వక్కలంక, ఇరుసుమండ ఈ ఏకాదశరుద్రులతో పాటుగా అయినవిల్లి వినయక స్వామి దర్శనం కూడా చేయించబడును. కార్తీక సోమవారం 04, 11, 18, 25 తేదీలలో ఉదయం 5 గంటలకు కొవ్వూరు డిపో నుండి బస్సులు బయలుదేరును.

టికెట్ వెలమనిషి ఒక్కరికి ఒకరికి రూ.350గా నిర్ణయించడం జరిగిందన్నారు. శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు సరికొత్త సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సదవకాశాన్నిభక్తులు వినియోగించుకోవ లసినదిగా కొవ్వూరు డిపో మేనేజర్ వైవివిఎస్ కుమార్ కోరారు.

# రోడ్లు నిర్మాణంలో నాణ్యత పాటించాలి - సీపీఎం

**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు ఎన్ని కిలోమీటర్లు వరకు నిర్మాణం చేస్తారో ప్రజలకు చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు ప్రభుత్వాని కోరారు. సోమవారం నాడు స్థానిక సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో వలి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ...కుక్కునూరు మండలానికి చాల సంవత్సరంలకు నూతన రోడ్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కానీ రోడ్లు నిర్మాణం నాణ్యత లేకపోవడంతో ప్రజలు బయన్దోళనలు చెందుతున్నారు. కుక్కునూరు మండల ప్రజల చిరకాల కోరికల్లో ఒక కోరిక రోడ్లు నిర్మాణం అని ఆ రోడ్లు నిర్మాణం పట్ల అందరు సంతోషంగా ఉన్నప్పటికీ, కొంత ఆందోళన కూడ ఉంది అని అన్నారు. వెంకటాపురం నుండి కుదుములుపాడు బ్రిడ్జి వరకు నిర్మాణం చేపడతార లేదా కివ్వాక వరకు మాత్రమేనా అనే సమాధానం చెప్పాలని, అసలు మండల రోడ్లు ఎన్ని నిధులు ప్రభుత్వం విడుదల చేసిందో బహిరంగంగా ప్రజలకు చెప్పాలని, రోడ్లు నిర్మాణం మధ్య మధ్యలో ఎందుకు వదిలేస్తున్నారు కూడ



చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు యర్రం సాయికిరణ్, మహబూబ్ పాషా,పులదాసు రమేష్,పట్ల లక్ష్మయ్య, ఎం.డి.పుల్లు తదితరులు పాల్గొన్నారు

# అర్జీలను సత్వరం పరిష్కరించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అందిన అర్జీల పరిష్కారం అర్జీదారుని సంతృప్తి చెందేలా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.సోమవారం ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం లో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి,డిఆర్డిఏపిడిఆర్. విజయ రాజు,ఆర్డిఓ అచ్యుత అంబరీష్,స్పెషల్ అర్జీదారులనుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి 284 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. పిజిఆర్ఎస్తో పాటు ముఖ్యమంత్రివారి కార్యాలయం నుండి అందిన అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు.

– అందిన అర్జీల్లో కొన్ని – కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామానికి చెందిన సప్త గిరిబాబు గ్రామ రెవిన్యూ ఆర్.ఎస్. నెం. 508 లో రాజవరం గ్రామానికి చెందిన వ్యక్తి చెరువును పూడ్చి వ్యవసాయం చేస్తున్నాడని, అధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ అందజేశారు.ఈ విషయంపై తగు పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కొయ్యలగూడెం తహసీల్దారును కలెక్టర్ ఆదేశించారు. కలిదిండి మండలం కలిదిండి గ్రామానికి చెందిన దిద్దె యోహాను అర్జీనిస్తూ తన భూమిని వేరే వారి పేరుమీద మ్యుటేషన్ చేయడానికి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తన భూమి తన తల్లిగారి పేరుమీద ఉందని కానీ అది వేరే వారిపేరుమీద రిజిస్ట్రేషన్ అయిందని, దయచేసి మ్యుటేషన్ చేయాలని కోరారు.

చింతలపూడి మండలం ధర్మాజీగూడెంకు చెందిన అక్కినేని రాంబాబు తనకు 65 సంవత్సరాలు పైబడివున్నానని, తనకు ఆరోగ్యం సరిగాలేదని, తనకు భార్యా, పిల్లలు ఎవ్వరూ లేరని అనాధనని తను బ్రతకడం కష్టంగా ఉందని తనకు పెన్షన్ ఇప్పించమని కోరుతూ ధరఖాస్తు అందజేసారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెం కొట్టు అంజమ్మ తమ భూమి ఆక్రమణకు గురైయిందని భూమిని సర్వేచేసి సరిహద్దులు నిర్ణయించాలని పంచాయితీ వారిని కోరగా వారువచ్చి సరిహద్దులు నిర్ణయించారని ఈదృష్ట్యా తమ భూమిని అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: గురువాయిగూడెంలో కర్ర కోత మిషన్‌లో పనిచేస్తున్న పుట్లగట్ల గూడెం గ్రామానికి చెందిన కవులూరి చరణ్ (20) అనే యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. కోత మిషన్ యజమాని మేకల గంగాధర్ తిలక్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, ఆస్పత్రి దగ్గరికి భారీగా గ్రామస్తులు చేరుకున్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు చేసుకోవాలి : ఎమ్మెల్యే రోషన్ కుమార్



చింతలపూడి,మేజర్‌న్యూస్: జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన మహంకాళి రామ్మోహన్ రావు రూ.1 లక్ష రూపాయల లైఫ్ టైం టిడిపి సభ్యత్వ నమోదు కార్డు అందుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సొంగ రోషన్ కుమార్ అందజేశారు. సభ్యత్వ నమోదు చేసుకున్న రామ్మోహన్ రావుని ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అభినందించారు. ప్రతి కార్యకర్త టిడిపి సభ్యత్వం నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## పారిశుద్యాన్ని పరిశీలించిన కమిషనర్



నరసాపురం, మేజర్ న్యూస్ : పురపాలక సంఘం పరిధిలో 29వ వార్డు అరుంధతి పేటలో పలు వీధులను మున్సిపల్ కమీషనర్ యం అంజయ్య సోమవారం పరిశీలించారు. 29వ వార్డు అరుంధతి పేటలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కార చర్యల్లో భాగంగా 14 వ సచివాలయం అరుంధతి పేట పరిధి ఆకస్మికంగా పర్యటించి స్థానికంగా ఉన్న రోడ్లు, మురుగు కాలువల సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకుని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ సిర్ర కాంతమ్మ, సానిటరి ఇంస్పెక్టర్ ప్రసాద్ కిశోర్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమలలో అమరవీరుల సంస్కరణ దినోత్సవ ర్యాలీ





ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవ ర్యాలీని స్థానిక ఎస్సై సుధీర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నుండి గురుకుల పాఠశాల బాలికలతో ర్యాలీని ప్రారంభించి గరుడ బొమ్మ కూడలి వరకు సాగింది. భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ విల్సన్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రజలు స్వేచ్ఛగా ఉండటానికి దేశ సరిహద్దుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగ ఫలమే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తుఫాను హెచ్చరిక నేపథ్యంలో యాక్షన్ ప్లాన్

– మండలాల్లో సిద్ధంగా ఉండాలి – రైతులను అప్రమత్తం చేయాలి

**భీమవరం,మేజర్ న్యూస్:** తుఫాను హెచ్చరిక కారణంగా అక్టోబర్ 24, 25 తేదీల్లో జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, వీటిని ఎదుర్కొనేందుకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధాన్యం తడవకుండా భద్రపరుచుకునేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలను రైతులకు వ్యవసాయ అధికారులు తెలియజెప్పాలన్నారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకూడదని స్పష్టం చేశారు. ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో మండల అధికారులంతా ఒక బృందంగా ఏర్పడి పరస్పరం సమన్వయంతో, సహకారంతో పనిచేసి తుఫాను సమర్ధవంతంగా ఎదుర్కొనాలని చెప్పారు. మండల స్థాయి అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను ముందే గుర్తించి, అవసరమైతే ప్రజలను తరలించాలన్నారు. అన్ని వసతులతో పునరావాస శిబిరాలను సిద్ధం చేయాలని, అవసరమైన ఆహార పదార్ధాలను, మందులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. వంతెనలు, కాజ్‌వేల వద్ద కాపలా ఉంచాలని చెప్పారు. ఆర్‌డిఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించడంతోపాటు,ఎప్పటికప్పుడు పరిస్థితిని జిల్లా



కేంద్రానికి తెలియజేయాలని ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో కంట్రోలు రూములను ఏర్పాటు చేయాలన్నారు. చెరువుగట్లును బలోపేతం చేయాలని సూచించారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామాల అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బొమ్మిడినాయకర్‌తెలిపారు. సోమవారం మొగల్తూరుమండలంలోని పాతపాడు, జగన్నాధపురం, కాళీపట్నం, పడమర,కొత్తో బిట,పేరుపాలెం సౌత్, రామన్నపాలెం గ్రామాల్లో రూ.1కోటి 45లక్షలు ఎన్‌ఆర్జీ ,నిధులు, నరసాపురం మండలంలో సీతారాంపురం నార్త్ 30 లక్షలు డ్రైనేజీ, కే బేతపూడి లో 20 లక్షల సిసి రోడ్డు జీఎస్ నిధులతో నిర్మించే రహదారుల నిర్మాణాలకు ఆయన నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఆదే గ్రామాల్లో ఇటీవల నిర్మించిన పలు రహదారులను ప్రారంబించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ బలోపేతంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఇతోదిక నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కొల్లాడి గోపికృష్ణ, గుబ్బలనాగరాజు,కోటిపల్లి వెంకటేశ్వరరావు ,వలవల నాని ,గటెం శీను,గుబ్బల మారాజు,బందెల రవీంద్ర, నిప్పులేటి తారక రామారావు, వాతాడి ఉమా,వట్టిప్రోలు సతీష్,గ్రామ సర్పంచ్లు కొప్పాడ లక్ష్మీ తులసీ,కవురు సావిత్రి జ్యోతిప్రసాదరాజు, పడవల సత్యనారాయణ, తిరుమాని విజయలక్ష్మీ, ఎలీషా,నాయకులు మేళం బన్ను, మేకల ఆజా,పిప్పళ్ళ సత్య, సత్తినేని శ్రీనివాస తాతాజీ,మండల అయితం బుజ్జి, జోగి పండు,మాజీవైస్ ఎంపీపీ అంగ్రాజు రామన్న,బోణం నర్సింహరావు, తహశీల్దార్ రాజ్ కిషోర్,ఎంపీడీవో త్రిశూల పాణి, డిఈ సత్యనారాయణ ఏఈ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి శిక్షణా కార్యక్రమం



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి పి. చెన్నారావు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి,ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు,ఆర్ ఎస్ కె ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 23 రెవెన్యూ గ్రామాలను 9క్లస్టర్‌లుగా చేసి,9ధాన్యం కొనుగోలు కేంద్రాలనుఅగిరిపల్లి ,చొప్పరమెట్ల, ఈదులగూడెం,సూరవరం ,నరసింగపాలెం, అడవినెక్కలం, బొద్దనపల్లి,నూగొండపల్లి ,ఈదర–1 రైతు సేవ కేంద్రాల్లో ప్రారంభించిన్నట్లు తెలిపారు.ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను,పిఏసి ఎస్,డీసీ ఎంఎస్ వారు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏలూరు జిల్లా సివిల్ సప్లై ఆఫీసు నుండి వచ్చిన టెక్నికల్ అసిస్టెంట్ ప్రవంతి ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పలగాని చెన్నారావు, డిప్యూటీ తహసిల్దారు పవన్ కుమార్ గారు,జిల్లా సివిల్ సప్లై కార్యాలయ టెక్నికల్ అసిస్టెంట్ అయిన ప్రవంతి , పీపీసీ ఇన్చార్జులు,టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, రస్క్ ఆర్ ఎస్ కె ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం మండలంలో గ్రామీణ భవన నిర్మాణ సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలని తాడేపల్లిగూడెం ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి మండలపర్తి హరీష్ అన్నారు. మాధవరం గ్రామం గణపతి సెంటర్లో గోదావరి గ్రామీణ భవన నిర్మాణ కార్మిక సంఘం తాడేపల్లిగూడెం మండల సమితి సమావేశం నూతన అధ్యక్షుడు గంధం సత్యనారాయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి పి ఆదినారాయణ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డును అమలు చేయాలని అన్నారు. పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ రంగాన్ని నిర్వీర్యం చేసిందని దానివల్ల కార్మికులు రోడ్డున పడ్డారని విమర్శించారు. ఏఐటియుసి ఆర్గనైజింగ్




సెక్రటరీ కే లక్ష్మీనారాయణ,సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కోడే సాయి బాలాజీ గోదావరి గ్రామీణ భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి కంకిపాటి రాజు సహాయ కార్యదర్శి నూకల సత్యనారాయణ రుద్రా శ్రీనివాస్ భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతిభ పురస్కారం అందుకున్న జయ కిషోర్ బాబు



**కైకలూరు,మేజర్ న్యూస్,** డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ప్రతిభ పురస్కారం అందుకున్న జాగృతి స్కూల్ ప్రిన్సిపాల్ పానేం జయ కిషోర్ బాబు.. పిల్లలు బంగారు భవిష్యత్తును నిర్దేశించే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని అందుకే వారిని దైవ స్వరూపు లుగా భావిస్తూ విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల విశ్వవిద్యాలయాలకు యాజమాన్యాలకు.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ పురస్కారాన్ని జాగృతి పాఠశాల ప్రిన్సిపాల్ పానేం జయ కిషోర్ బాబు అందుకోవటం గర్వించదగ్గ విషయమని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. గుంటూరులోని ఆంధ్ర క్రైస్తవ కళాశాల వేదికలో సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ ప్రతిభ పురస్కారాన్ని అందజేశారు. ముఖ్య అతిథిగా కేవిస్ లక్ష్మణరావు విద్యారంగ అభివృద్ధిలో కృషి చేస్తున్న కిషోర్ బాబుకి ఈ పురస్కారాన్ని అందజేశారు. కిషోర్ బాబుకి పాఠశాల ఉపాధ్యాయ మిత్ర బృందం అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా లెక్చరర్స్ టీచర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని లక్ష్మణరావు కోరారు.

## భూమి సమస్యలు పరిష్కారానికి సదస్సులు : తాసిల్దార్



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** అపరిష్కృతంగావున్న భూమి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని,ఈ సభల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని తాసిల్దార్ రాజరాజేశ్వరిఅన్నారు. సోమవారం చినమామిడిపల్లిలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు తాసిల్దార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రైతులు,భూ యజమానులు ఉమ్మడి ఆస్తులను, ప్రక్షాళన చేసుకునేందుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,ఈ సభల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కారాన్ని కనుగొనవచ్చు అన్నారు. చిన్న మామిడిపల్లిలో సుమారు 800 ఎకరాలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిష్కరించాలని రైతులు, కౌన్సిలర్ పాలూరి బాబ్జి కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఆడిదల శ్యామల,డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, ఆర్ ఐ లక్ష్మీనారాయణతదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై డిటిగా ఐతం సత్యనారాయణ



**నరసాపురం, మేజర్ న్యూస్:** సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్‌గా ఐతం సత్యనారాయణ సోమవారం విధుల్లో చేరారు. ఆయన ఇప్పటివరకు పోడూరు, పాలకొల్లు డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేసి బదిలీపై నరసాపురం,ఎలమంచిలి డిప్యూటీ తాసిల్దార్‌గా నియమితుల య్యారు. విధుల్లో చేరిన సత్యనారాయణకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

## అమ్మవారి హుండీ కానుకలు లెక్కింపు



**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవాలయంలో గల హుండీలు సోమవారం ఉదయం 10 గంటలకు తనిఖీ అధికారి దేవాదాయ ధర్మాదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో సదరు పోలీస్, రెవెన్యూ శాఖ, గ్రామస్తులు దేవాల య సిబ్బంది సేవా సమితి వారిచే హుండీలు తెరచి లెక్కించగా 121 రోజులకు గాను నగదు రూపేనా రూ. 9,07,104 ఆదాయం వచ్చి యున్నది అని ఆలయ కార్య నిర్వాహణ అధికారి కె. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సహకార సంఘాలు రైతుల ప్రయోజనాలు కాపాడాలి

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**ఉండి,మేజర్ న్యూస్:** ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో పిఏసిఎస్ లు (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు) ప్రతినిధులకు సమగ్ర పోషక యాజమాన్యంపై (ఎరువుల వ్యాపారంపై) అందిస్తున్న సర్టిఫికెట్ కోర్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సొసైటీలు నిరంతరం మేలైన సేవలను రైతులకు అందించాలన్నారు. పిఏసిఎస్లు రైతుల సంక్షేమం కోసం ఉద్దేశించి ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తుంచుకోవాలన్నారు. సన్న,చిన్నకారు రైతులకు ఉపయోగపడే సర్వీసులను సొసైటీల ద్వారా అందించాలని సూచించారు. సిసిఆర్సి కార్డ్స్ పొందిన కౌలు రైతులకు సొసైటీల ద్వారా విరివిగా రుణాలు అందజేయాలని సూచించారు. సొసైటీలు ఆర్థిక పరిపుష్టికి వివిధ రంగాలలో ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

జిల్లాలో 122 సహకార సంఘాలు వున్నాయని, రైతులకు రుణ,రుణేతర కార్యకలాపాల ద్వారా స్థిరమైన సహాయాన్ని అందిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి గణనీయంగా దోహదపడుతున్నాయన్నారు. 30 మంది పిఏసిఎస్ ప్రతినిధులకు ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో,20 మందికి వెంకటరామన్న గూడెం కృషి విజ్ఞాన కేంద్రంలో,నలుగురికి ఎన్టీఆర్ జిల్లా గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో,6 మందికి నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రంలో,16 మందికి గుంటూరు కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. సర్టిఫికెట్ పొందిన అనంతరం పిఏసిఎస్ల ద్వారా ఎరువుల వ్యాపారం కొనసాగించడం జరుగుతుంది అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.నాగరాజు,ఉండి కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ అండ్ హెడ్ డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు,డివిజనల్ కోఆపరేటివ్ అధికారి కె.వెంకటేశ్వర రావు,ఎస్ఏఎల్సిఓ జి.సత్యనారాయణ, భీమవరం ఏడిఏ సిహెచ్ శ్రీనివాస్, కోపరేటివ్, కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖల సిబ్బంది, శిక్షణ పొందే పిఏసిఎస్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**– ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. మహిళలంతా స్వశక్తితో ఎదిగి జీవనోపాధి పొందాలని ఆకాంక్షించారు. ఏలూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల స్టాల్స్‌ను ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్టాల్స్‌లోని వివిధ ఉత్పత్తుల వివరాలను, వాటిని తయారు చేసేందుకు అయిన వ్యయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చంటి వారికి పలు సూచనలు చేశారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ క్రమంలోనే కొన్ని ఉత్పత్తులను ఎమ్మెల్యే స్వయంగా కొనుగోలు చేసి సభ్యుల్లో స్ఫూర్తిని నింపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు మెప్మా బజార్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ డ్వాక్రా ఉత్పత్తులను ప్రజలందరూ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ బి. రూప్నిరాణి, కార్పొరేషన్ కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, జాల బాలాజీ, ఎస్ఎమ్మార్ పెదబాబు, కార్పొరేషన్ పీవో కృష్ణమూర్తి, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, పలువురు కార్పొరేటర్లు, సీవోలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరులు చిరస్మరణీయులు : డీఎస్పీ వెంకటేశ్వరరావు





**పోలవరం,మేజర్న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలవరం మండల కేంద్రంలో దేశ రక్షణ కోసం విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు,సిఐ బాల సురేష్,ఎస్ఐ పవన్ కుమార్ ,పోలీస్ సిబ్బంది సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు.పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలనుండి విద్యార్థులతో కలిసి డిఎస్పి,సిఐ,ఎస్ఐలు పోలవరం ఏటుగట్టుసెంటర్ వరకు భారీర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి రెండు నిమిషాలు మౌనం పాటించి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులు చిరస్మరణీయులని అన్నారు.అమరుల త్యాగాలు,ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం, ఫ్యాక్షనిజం వంటి విచ్ఛిన్నకర శక్తులతో, నేరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో పోరాడుతూ సమ సమాజ నిర్మాణానికి పోలీసులు కంకణబద్ధులై విధులను నిర్వహిస్తున్నారన్నారు.

పోలీస్ అధికారులు,జవానులు సంఘవిద్రోహ శక్తులైన మావోయిస్టులు, తీవ్రవాదులు,ఉగ్రవాదులు,మతతత్వ తీవ్రవాదులు,శత్రు దేశాల ఉగ్ర దాడులలో ప్రాణాలు అర్పించారన్నారు. అమరులైన పోలీసుల త్యాగనిరతి స్ఫూర్తిదాయకం అని, పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ వారినుండి స్ఫూర్తిని పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు,సిఐ బాల సురేష్, ఎస్ ఐ పవన్ కుమార్, ఏఎస్ఐ నాగేశ్వరరావు, కానిస్టేబుళ్లు రాజు, కోటేశ్వరరావు, నాగరాజు, మహిళాకానిస్టేబుల్,విద్యార్థినివిద్యార్థులుప్రజలు పాల్గొన్నారు..

## ప్రశంసా పత్రం అందుకున్న సిఐ వెంకటేశ్వరరావు



**జీలుగుమిల్లి,మేజర్న్యూస్:** ఉత్తమ సేవలకు గాను ప్రశంస పత్రాన్ని అందుకున్న జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వర రావు కు జీలుగుమిల్లి ఎస్ఐ పి నవీన్ కుమార్ మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఏలూరులోని పోలీసు ప్రధాన కార్యాలయం పోలీస్ పేరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన పోలీసుల అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. వారు మరెన్నో ప్రశంసాపత్రాలు అందుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన వెంకన్న హుండీ ఆదాయం రూ.3కోట్ల 3లక్షల 89 వేలు 678






**ద్వారకాతిరుమల,మేజర్న్యూస్:** చిన వెంకన్న ఆలయ హుండి లెక్కింపు సోమవారం ఉదయం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు తో ప్రమోద కళ్యాణ మండపంలో హుండీ లె క్కించ గా 33 రోజులకు గాను భక్తులు సమర్పించిన నగదు రూపేణా రూ 3 కోటి 3లక్షల 89వేల 678 లు కానుకలు రూపేనా బంగారం 597 గ్రాములు వెండి 8 కేజీల 244 గ్రాములు అలాగే పాతవి 500 నోట్లు(45),2000(39) వెరశి రూ1లక్ష 500లు లభ్యమైనట్లు అలాగే 14 పలు విదేశీ కరెన్సీ కూడా లభ్యమైనట్లు ఆలయ ఈ ఓ ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు.

ఈ క్రమంలో అని విభాగాల ఆలయ ఏఈవోలు సూపరింటెండెంట్ లు,సిబ్బంది సేవకులు పాల్గొన్నారు.

## ఆశ్రం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో చర్మ వ్యాధులపై అవగాహన

**– అంకిత భావంతో నూతన చికిత్సలకు శ్రీకారం**





**ఏలూరు,మేజర్ న్యూస్:**ఆశ్రం హాస్పిటల్స్, ఆధ్వర్యంలో చర్మ వ్యాధుల పై నూతన చికిత్స విధానముల శీర్షికనచర్చావేదిక ఆదివారం నిర్వహించారు. ప్రముఖ ఐఎడివిఎల్ ఎస్.ఐ.జి చర్మ శస్త్ర చికిత్స కమిటీ అనుసంధానముతో,చర్మ వ్యాధుల విభాగములో ఉన్న వైద్య విద్యార్థులకు ఈ సర్జరీ విధానములను తెలియజేయుటకు నిర్వహించిన సదస్సుకు వివిధ ప్రాంతాలనుండి 176 మంది వైద్య విద్యార్థులు హాజరయ్యారు.

ఈ చర్చావేదిక నందు చర్మ సంబంధిత చికిత్సలలో భాగముగా, చికిత్సా విధానము, ఆపరేషన్ చేయు విధానం, బొల్లి వ్యాధుల చికిత్సలు, పుట్టు మచ్చలు తీసివేయుటకు ఆపరేషన్, చర్మంపై ఏర్పడు కంతుల తీయుటకు అవసరమగు ఆపరేషన్లపై ప్రముఖ ఆశ్రం సర్జన్ల చే ఈ శిక్షణా శిబిరము ఏర్పాటు చేసినట్లు డా.నిరుపమ తెలియజేసారు.

ఈ శిక్షణా శిబిరము ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్చే గుర్తింపు పొందినది. ఈకార్యక్రమంలో జనరల్ సర్జన్లు,అనస్థీషియాలజిస్టు, ఆశ్రం మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ చేబ్రోలు శ్రీనివాస రావు, వైస్ ప్రిన్సిపాల్ వేణు గోపాలరాజు, సూపరింటెండెంట్ డా.శాంతయ్య,గ్రూప్సి.ఓ.రాజరాజన్,సి.ఇ.ఓ డా.హనుమంత రావు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.